నేటి బాలలే భావిభారత పౌరులు

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి • సత్యశోధన పాదయాత్రకు సంఘీభావం

జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే బండ్ల, రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్

గద్వాల, అక్టోబర్ 15: నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని ఎమ్మెల్యే కృష్ణమో హన్ రెడ్డి పేర్కొన్నారు. రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్ చేపట్టిన బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర మంగళవారం గద్వాలకు చేరుకున్నది. ఎమ్మెల్యే బండ్ల పాద యాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. అనంతరం గద్వాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు గాంధీ వేషధారణతో పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాద యాత్ర చేస్తున్న రిటైర్డ్ డీఈవో మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చెడు మార్గాలకు వ్యసనమవుతున్నారని.. వాటిని నివారించడానికి విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, ప్రజల్లో చైతన్యం తీసుకరావడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ, చేనేత రంగాల్లో స్వదేశీ వస్తువులను వాడి విదేశీ వస్తువులను బహిష్కరించాలనే అంశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. బాపుబాటలో సత్యశోధన పాదయాత్రతో బాలలను చైతన్యవంతులను చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. గాంధీ సంస్థల చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ మురళి, గాంధీజ్ఞాన ప్రతిష్ట ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి నాయకులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సబ్సిడీ రుణాలు వారంలో గ్రౌండింగ్ చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 15: 2018–19లో స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల ద్వారా మంజూరైన సబ్సిడీ రుణాలు వారంలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖల అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్లతో ఇప్పటివరకు సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి కారణాలపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో శాఖ ద్వారా ఏడాదివారీగా స్వయం ఉపాధికి మంజూరైన రుణాలు, గ్రౌండింగ్ అయిన వివరాలు, ఇంకా మిగిలి పోయిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల ద్వారా 80శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి సబ్సిడీ అడ్వాన్సుగా బ్యాంకులో జమ చేసినప్పటికీ కేవలం 20శాతం రుణం ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకని లీడ్ బ్యాంకు మేనేజర్‌ను ప్రశ్నించారు. 2018–19 సంవత్సరం వారీగా, లబ్ధిదారుడి వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి కారణాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సంక్షేమ శాఖల అధికారులు, లీడ్‌బ్యాంకు మేనేజర్‌ను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా తీసుకొని గ్రామం వారీగా ఎంపీడీవోలు బాధ్యత తీసుకొని వారం రోజుల్లో అన్నిరకాల రుణాలు గ్రౌండింగ్ అయ్యేవిధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధిదారుడికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా గ్రామీణాభివృద్ధి శాఖ సీసీలకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డీవో ఉమాదేవి, జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీవో పద్మావతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, గిరిజన సంక్షేమాధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజర్ కౌశల్ కిశోర్ పాల్గొన్నారు.

మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

- జోగులాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

పోలీస్ సిబ్బందితో ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల, అక్టోబర్ 15: పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వీస్‌లో ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకున్నారు. విధి నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశించారు. అనంతరం మూడేండ్లుగా నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ రికార్డ్‌లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సంఘవిద్రోహశక్తులపై నిరంతరం నిఘా ఉంచి వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఆదేశించారు. వారంలో రెండుమూడుసార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యానారాయణ, సీఐ నాగేశ్వర్‌రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- ఘనంగా అబ్దుల్ కలాం జయంతి
- నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు, అధ్యాపక బృందం

వనపర్తిలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గద్వాలలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు

వనపర్తి టౌన్, అక్టోబర్ 15: మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడని, కలాం ఆశయ సాధనలో నేటి యువత ముందుకు సాగాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కలాం జయంతిని మంగళవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నివాసంలో కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు కలాం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కలాం ఆశయ సాధనలో నేటి యువత ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, గులాం ఖాదర్ ఖాన్, జోహె హుస్సేన్, గిరి, సయ్యద్, జమేల్, ఏకే పాషా, అరీఫ్, సునిల్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, రఘు, జేపీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలాం జీవితం ఆదర్శం: ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, అక్టోబర్ 15: నేటి యువతకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ హనుమంతు, శ్రీకాంత్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, అక్టోబర్ 15: స్థానిక జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కేఎస్‌డీ రాజు, అధ్యాపకులు రాజగోపాల్, మహేశ్, రంగస్వామి, రఘు, భరత్, శ్రీజ, సుప్రజ, శేఖర్, అంజి, గోపాల్, రమేశ్, మోహన్, నర్సింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతిని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ, యూనిట్ ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్ నర్సింహులు, అధ్యాపకులు దేవ సేనారెడ్డి, తిమోతి, జయరాం, రవిప్రకాశ్ శెట్టి, ఇప్తికర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం మహనీయుడు

అయిజ, అక్టోబర్ 15: ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప మహనీయుడని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా నాయకురాలు ప్రేమలతతో కలిసి కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అయిజ అఖిల పక్ష కమిటీ నాయకులు అబ్దుల్ కలాంకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్ కళాశాలలో..

అలంపూర్, అక్టోబర్ 15 : పట్టణంలోని జూనియర్ కళాశాలలో బుధవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, రాముడు, రామచంద్రయ్య, రఘువీర్, వెంకటరాణి, విద్యార్థినీ, విద్యార్థులు, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

గద్వాల రూరల్, అక్టోబర్ 15: అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో హనుమంతునాయుడు స్వగృహం వద్ద ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అతని వినయం, దృష్టి జ్ఞానం విద్యపై అచెంచలమైన అంకితభావం లక్షలాది మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనేశ్, శేఖర్ నాయుడు, వెంకటేశ్, రాము, రాజు నాయుడు పాల్గొన్నారు.

గట్టు కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

అయిజలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

నూతన ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

నూతన ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 15: జిల్లాలో కొత్తగా నియమితులైన స్కూల్‌అసిస్టెంట్, ఎస్జీటీ ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా పనిచేయాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యతా క్రమంలో అవసరమైన పాఠశాలలకు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్‌లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు ఉంటాయన్నారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు వారికి కేటాయించిన పాఠశాలల్లో బుధవారం విధులకు కచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపుల అనంతరం ఎలాంటి సిఫారసులకు తావులేదన్నారు. రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి అక్షరాస్యతలో జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిచేయాలి

గ్రామ పంచాయతీ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి రోజు కనీసం 25 దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారం రోజుల్లో 250 దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో తిరిగి భూ వివరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయిలో ఎంపీవోలు, గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, ఆర్ఐలు బృందాలుగా ఏర్పడి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డీపీవో శ్యాంసుందర్, నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

- ఎస్పీ రావుల గిరిధర్

కొత్తకోట ఠాణాలో మొక్క నాటుతున్న ఎస్పీ గిరిధర్

మదనాపురం, అక్టోబర్ 15: పోలీస్ అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కొత్తకోట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. పెండింగ్‌లో కేసుల దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఠాణా ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్‌చార్జి ఎస్సై శివకుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గోపాల్‌పేట, అక్టోబర్ 15: రేవల్లి మండలంలోని బండరావిపాకులకు చెందిన బక్కయ్య, నాగమ్మ దంపతులు ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన పోశయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుల కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డిపరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ ఉమ్మడి మండల ఇన్‌చార్జి సత్య శీలారెడ్డి, మండలాధ్యక్షుడు పర్వతాలు ఉన్నారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి

వనపర్తి టౌన్, అక్టోబర్ 15: పట్టణంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని మంగళవారం వాల్మీకి సంఘం నేతలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. వాల్మీకి సంఘం సభ్యులు నారాయణ, మురళి, రాములు, దేవన్ననాయుడు, సింగోటం నాయుడు, ఎర్ర రవి, వెంకటేశ్, రాఘవేంద్ర, రవి, విష్ణు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

గద్వాల రూరల్, అక్టోబర్15: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం, సోమనాద్రి స్టేడియంలో రాష్ట్ర స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ అండర్–14 క్రికెట్ పోటీలు రెండో రోజు హోరాహోరీగా సాగాయి. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

గోపాల్‌పేట, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంపీడీవో శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నిలువ బియ్యం, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమాకాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.

అర్చకులకు జీతాలు అందించాలి

పాన్‌గల్, అక్టోబర్ 15: రాష్ట్రంలోని ఆలయాల్లో ధూపదీప నైవేద్య అర్చకులకు ప్రతినెలా జీతాలు అందించాలని అర్చకుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసచార్యులు, బాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బుసిరెడ్డిపల్లిలో జిల్లా స్థాయి స్వధర్మ ధూపదీప నైవేద్య అర్చక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధూపదీప నైవేద్య అర్చకులు నెలనెలా జీతాలు అందక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శశాంకశర్మ, ఆనంద్, అనంతరాములు, వెంకటయ్య ఉన్నారు.

సమావేశమైన అర్చకులు

జములమ్మ శతకం పుస్తకావిష్కరణ

గద్వాల రూరల్, అక్టోబర్ 15: విద్వత్ గద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో వారణాసి నాగేశ్వరచారి రచించిన జములమ్మ శతకం పుస్తకాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలుగు భాషపై ఆకర్షణను పెంచడానికి ఇలాంటి రచనలు కీలకంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు బోరవెల్లి పవన్ కుమార్, హరి నాగభూషణం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామన్‌గౌడ్, భీమ్‌సేన్ రావు, కవులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

తైక్వాండో పోటీల్లో రాణించాలి

అయిజ, అక్టోబర్ 15: తైక్వాండో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీహరి సూచించారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించి తల్లిదండ్రులు, గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్షావలి ఆచారి, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు శ్రీనివాసులు శెట్టి, రవికుమార్, మాస్టర్ సుధీర్‌కుమార్, తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్టులు పొందిన విద్యార్థులతో అసోసియేషన్ నాయకులు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

గోపాల్‌పేట, అక్టోబర్ 15: మలేరియా, డెంగీ, చికున్‌గున్యా బారిన పడకుండా ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పొల్కెపహాడ్‌లో జ్వరపీడిత సర్వే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారానికోసారి ఇంట్లో నీటి తొట్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ఈగల వల్ల అతిసార, టైఫాయిడ్ బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. నివాస పరిసరాల్లో మురుగు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం తొలగించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కుమార స్వామి, శ్రీనివాస్, సుచిత్ర, సుమిత్ర, రమాదేవి పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, అక్టోబర్ 15: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం తోపాటు కేతేపల్లి, తెల్లరాళ్లపల్లిలో వైద్య సిబ్బందితో కలిసి డ్రైడే నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిల్వ నీటిని తొలగించారు. గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వైద్యాధికారి తారశశాంక్, సీహెచ్‌వో రామయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటిని తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలి

కేటీదొడ్డి, అక్టోబర్ 15: ఈ నెల 17న వాల్మీకి జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో జయప్రదం చేయాలని వాల్మీకి సంఘం మండలాధ్యక్షుడు టీచర్ గోవింద్ ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండన్న, కృష్ణ, జంగిలప్ప, తాయప్ప, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం

ఉండవెల్లి, అక్టోబర్ 15: మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి జూనియర్ కాలేజీ విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ప్రిన్సిపాల్ మురళీధర్ రెడ్డి మంగళవారం అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మానవపాడు మండలం పెద్దపోతులపాడుకు చెందిన బోయ శ్రీనివాసులు, సునీత దంపతుల కుమారుడు సందీప్‌కుమార్ ఇంటర్ వరకు విశ్వశాంతి కాలేజీలో కొనసాగించి నీట్ ఫలితాల్లో సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం శుభపరిణామన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నా.. తమ కుమారుడిని గొప్ప లక్ష్యంతో డాక్టర్ చేశారన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

అర్ధరాత్రి ఇంటిపై మూకుమ్మడి దాడి

- రక్షణ కల్పించాలని బాధిత కుటుంబీకుల విజ్ఞప్తి
- భయం గుప్పిట్లో మిట్టనందిమల్ల ప్రజలు

అమరచింత, అక్టోబర్ 15: గ్రామంలోని కొంతమంది వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి అకారణంగా తమ ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడం తోపాటు అడ్డుపడిన వృద్ధులు, మహిళలు, ఏడాది చిన్నారిపై విచక్షణా రహితంగా దాడిచేసి భయభ్రాంతులకు గురిచేశారని కుమ్మరి హన్మంతు కుటుంబ సభ్యులు లక్ష్మమ్మ, పవిత్ర, రంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మంగళవారం ఉదయం అమరచింత ఠాణాలో దాడిచేసిన యువకులపై ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రెండురోజుల కిందట దుర్గామాత విగ్రహ నిమజ్జనం సందర్భంగా చేపట్టిన ఊరి గింపులో డీజే సౌండ్స్ కారణంగా అనారోగ్యంతో ఉన్న యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. అందరూ విషాదంలో ఉండగా.. సోమవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన నేశ రామకృష్ణ, చింతరేవుల అశోక్, రాయిచూర్ కుర్మారెడ్డి, నేశ మణివర్ధన్, ఉప్పేటి అరవింద్, పాతిరెడ్డి లోకేశ్ తమపై నానా దుర్భాషలాడుతూ మూసి ఉంచిన ఇంటి తలుపులను పగలకొట్టి వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లాడిపై విచక్షణారహితంగా దాడి చేశారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ కల్పించడంతో ప్రాణాలతో భయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. అకారణంగా తమపై దాడిచేసిన వారిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాగా.. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆరు గురిపై కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై సురేశ్ తెలిపారు.

అమరచింత పీఎస్ వద్ద బాధితులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **VANGURU ANURADHA W/o VANGURU NARSIMHA REDDY** R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist. T.G., Hereby declare that my name records in my passport bearing no. **B6367988** as **VANGURU ANURADHA W/o VANDURU NARASIMHA REDDY** my husband actual and correct name as per Aadhaar card is **VANGURU ANURADHA W/o VANGURU NARSIMHA REDDY** Cell No: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME

★ I, **VANGURU NARSIMHA REDDY S/o VANGOORU PEDDA CHENNA REDDY**, R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist.T.G., Hereby declare that my name records in my ssc memo and passport bearing no. **B6367445** as **VANGOORU NARASIMHA REDDY**. My actual and correct name as per Aadhaar card is **VANGURU NARSIMHA REDDY S/o VANGOORU PEDDA CHENNA REDDY.** Cell no: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME

★ **SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN**, R/o H.No.4-9-15, Vegitable Market, Narayanpet Town & Dist. my old name **SHAIK NASEER S/o SHAIK HUSAIN W/o NASERA BEGUM** I have changed my name as **SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN W/o NASIRUNNISA.**
NT-MBNR

WANTED

★**B.Sc. Computer Freshers 2022,** 2023, 2024 Batch Male Candidates కావలెను. జీతము 17,200+ అలవెన్సులు కలవు. కాంటాక్ట్ నెం: 9848169290.
NT-336728

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748